ఐదేళ్ల కాలంలో వైసీపీ పాలనలో అభివృద్ధి సున్నా

- ఒక్కఛాన్స్ అంటూ రాష్ట్రం అదోగతి
- మళ్ళీ అధికారం కోసం జిమ్మిక్కులు
- రా కదలి రా కార్యక్రమంలో నారా లోకేష్

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: బాడంగి మండలంలో బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ "రా కదలి రా" అనే కార్యక్రమం లో భాగంగా బాడంగి భహిరంగ సభ కి హాజరయ్యారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ ఒక్కసారి అధికారం ఇవ్వండి బాబోయ్ అంటూ అధికారం లోనికి వచ్చిన తరవాత ప్రజలు నడ్డి విరిచారని, రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని, ఇప్పుడు మళ్లీ అధికారం కోసం సి ఎం జగన్మోహన్ రెడ్డి ఏవో డ్రామాలు ఆడుతూ , కోడి కత్తి నాటకాలు ఆడుతూ అప్పుడు అధికారం సాధించి నట్టే మళ్ళీ అధికారం కోసం పలురకాల నాటకాలు ఆడుతున్నారని అన్నారు. మరొక 2 నెలలలో జగన్మోహన్ రెడ్డి నీ పని అయిపోయింది అని మేము అధికారం కు వచ్చిన తర్వాత నీతో ఆడుతామని అన్నారు.ప్రజలు అందరికీ ఈ సమావేశం లో నేను చెప్పిన హామీలు ఏవి అయితే ఉన్నాయో అవి అన్ని నెరవేరుస్తాము అని, నిరుద్యోగ ఆడపడుచులకు ఒక్కరూ ఉంటే 12 వేలు, ఇద్దరు ఉంటే 24 వేలు ఇంట్లో ముగ్గురు ఉన్నట్లు అయితే 40 వెల్ వరకు అందిస్తామని, అలాగే అభివృద్ధి పనులు ఎన్నో చేపడతామని తెలుగు దేశం పార్టీ నీ గెలిపించాలని కోరారు. ఈ భహిరంగ సభకు పార్టీ కార్యకర్తలను సమన్వయ పరిచేందుకు టిడిపి ఉత్తరాంధ్ర ఇన్చార్జి అర్ కే కె కే రంగారావు(బేబీ నాయన), మాజీ శాసన సభ్యులు తెంటు లక్ష్మున్నాయుడు ఈ పార్టీ మీటింగ్ కు నాయకత్వం వహిం చారు. ఈ భహిరంగసభలో తెంటు లక్ష్మున్నా యుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో సరైన రోడ్ సదుపాయాలు లేక ప్రజలు ప్రయాణం చేయడానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నారుని అలాగే ప్రజలకు జగన్మోహన్ రెడ్డి చేసిన మేలు ఏవి లేవుకాని , కష్టాలే ఎక్కువని, ఇవన్నీ దృష్టి లో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ నారా లోకేష్ అన్న చేస్తున్న పాదయాత్రను దృష్టిలో పెట్టుకొని మనం అందరం కష్టపడి పార్టీని గెలిపించాలని, జగన్మోహన్ రెడ్డి నీ సాగనంపాలని అన్నారు. అనంతరం బేబీ నాయన మాట్లాడుతూ వై ఎస్సార్ పార్టీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పాలన లో చాలా ఇబ్బందులు పడ్డామని, అభివృద్ధి కార్యక్రమాలు ఏమి లేవని, రోడ్ లు అన్ని ఎక్కడికక్కడ గుంతలుగా మారాయని, ప్రాజెక్ట్ లు లాంటి అభివృద్ధిలు అస్సలే లేవని , మా నియోజక వర్గంలో పాశ్తేరు, రంగరాయిపురం, బొబ్బిలి ప్రయాణం చేసే బ్రిడ్జి లు శిథిలావస్థకు చేరాయి అని, అవి శంకుస్థాపనకు పరిమితం తప్ప , అయిదేళ్ల కాలం లో అభివృద్ధి సున్నా అని టి డి పి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత ఈ అభివృద్ధి పనులు అన్ని నెరవేరుస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కిరడ అప్పలస్వామి , చీపురుపల్లి నియోజకవర్గం నుంచి కిమిడి నాగార్జున , బెబినాయన, లక్ష్మున్నయిడు, నాలుగు మండలాల నుంచి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధమైంది ఎన్నికల శంఖా రావం కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం చీపురుపల్లిలో పర్యటించనున్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కిమిడి నాగార్జున ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. భారీ వేదికను ఏర్పాటు చేసి పర్యటనను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. నియోజకవర్గ నలుమూలల నుంచి జనాన్ని భారీ ఎత్తున సమీకరణ చేస్తున్నారు. ఏర్పాట్ల నిర్వాహణలో టిడిపి నాయకులు పైల బలరాం, రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, గద్దె బాబురావు, గవిడి నాగరాజు, నారాయణరావు, శనపతి శ్రీనివాసరావు, మీసాల శ్రీధర్ తదితరులు సహకారాన్ని అందించారు.

మైనారిటీ సంక్షేమ అధికారిగా శామ్యూల్ జాన్ బాధ్యతలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా రుద్రపాటి శామ్యూల్ జాన్ బుధవారం తమ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పార్వతీపురం-మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు కూడా ఆయన మైనారిటీ సంక్షేమ అధికారిగా వ్యవహరిస్తారు. మన్యం జిల్లాలో స్టేట్ ఆడిట్ విభాగంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా ఇటీవల పనిచేసిన శామ్యూల్ జాన్ చేసుకున్న అభ్యర్థన మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా నియమిస్తూ ఆ శాఖ కార్యదర్శి ఏ.ఎం.డి. ఇంతియాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శామ్యూల్ జాన్ ను ఆ శాఖ సిబ్బంది, పలువురు మైనారిటీ ప్రముఖులు అభినందించారు.

తక్షణమే 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలి

ఏపి.ఎన్జీవో అధ్యక్షులు కొమ్మూరు

విశాలాంధ్ర-భోగాపురం: రాష్ట్రంలో విపరీతంగా ధరలు పెరిగిన కారణంగా తక్షణమే 30 శాతం మధ్యంతర భృతి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ఏ.పి.యస్.జి.ఓ. అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 15 లక్షల మంది ఉద్యోగ. ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏపి.ఎన్జీవో పిలుపు మేరకు బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ లు, జిపిఎఫ్. ఏపిజిఎల్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐ.ఆర్.వెంటనే ప్రకటించాలని కోరారు.. కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, పెండింగ్ డిఏలు ఏరియర్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో, జాయింట్ కార్యదర్శి ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ శేఖర్, మహిళా కార్యదర్శి పి. కృష్ణవేణి, రమణ సత్యనారాయణ అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

అన్నదాతలపై ఉక్కు పాదం తగదు

అన్నదాతలకు అండగా ఆప్...

ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం "ఢిల్లీ చలో" చేపట్టిన అన్నదాతలపై కేంద్రం ఉక్కుపాదం మోపడం సరికాదని, రైతు సంఘాల నేతలతో తక్షణమే చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.దయానంద్ డిమాండ్ చేసారు. బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రిందట కేంద్రం ఇచ్చిన హామీలను నేటికీ అమలుచేయకపోవడంతో రైతులు ఉద్యమబాట పట్టారని, ప్రధానంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం, స్వామినాధన్ కమిషన్ సిఫారసులను అమలుచేయడం, రైతు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం అందించక పోవటం, రైతులపై పెట్టిన కేసుల మాఫీ లాంటి హామీలున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతీ ఒక్కరికీ ఉంటుందని, కానీ బీజేపీ ప్రభుత్వం మాత్రం రైతులు ఢిల్లీ రాకుండా సరిహద్దుల వద్ద ఇనప ముళ్ల కంచెలు, సిమెంట్ దిమ్మలు, మేకులతో అడ్డుకోవాలని చూడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైతులపైకి టియర్ గ్యాస్, వాటర్ కాన్లు, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించడం, జైళ్లలో పెట్టాలని చూడడం దారుణమని మండిపడ్డారు. రైతుల డిమాండ్లు న్యాయమైనవని, ప్రజాస్వామ్యయుతంగా చేపట్టే నిరసనకు తమ మద్ధతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్. కోట కన్వీనర్ పూసపాటి ప్రతాప్ వర్మ, విజయనగరం నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, సి వై ఎస్ ఎస్ కన్వీనర్ నయీమ్, సోషల్ మీడియా కన్వీనర్ కానూరు శంకర్ రావు, కిలాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌కు ఘన స్వాగతం...

విశాలాంధ్ర-రామభద్రపురం: శంకరావం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం మండలంలోని తారాపురం, రామభద్ర పురం, నాయుడు వలస, గజ రయనవలస, గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డు మీద చేరుకొని లోకేష్ కు ఘనంగా పూలమాలలతో బొకేలతో స్వాగతం పలికారు. తారాపురంలో సర్పంచ్ బె వర రవణమ్మ ఎంపీటీసీ సభ్యులు బేవర సునీత, టిడిపి నాయకులు బేవర సీతారాం గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. లోకేష్ రోడ్డు పొడవునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ సెకండ్స్ ఇస్తూ ముందుకు కదిలారు. కార్యక్రమంలో తారాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

16న జరుగు సంయుక్త కిసాన్ గ్రామీణ భారత్ బంద్ ని జయప్రదం చేయండి

రైతు కూలీ సంఘం, పట్టణ కళాసి సంఘం పిలుపు

విశాలాంధ్ర-బొబ్బిలి : సంయుక్త కిసాన్ మోర్చా. అఖిలభారత కార్మిక సంఘాల ఐక్యవేదికలు ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా బందును విజయవంతం చేయాలని రైతు కూలీ సంఘం, పట్టణ కళాసి సంఘం సంయుక్తంగా పిలుపునిచ్చాయి. రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ 18 నెలలపాటు దేశ రైతాంగమంతా, ముఖ్యంగా ఉత్తర భారత రైతాంగం 700 మంది పైగా ప్రాణాలు కోల్పోయి సాగించిన పోరాటం తర్వాత మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తానని ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం, ఇప్పుడు మరలా అదే నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలులోకి తీసుకొస్తున్నదని కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ తో తేటతెల్లమయిందిని అన్నారు. భారత ఆహార సంస్థ, కేంద్ర గిడ్డంగుల సంస్థ గిడ్డంగులను ఇప్పటికే ఆదానిలకి కట్టబెట్టిందని ఇప్పుడు వ్యవసాయ రంగం అంతటిని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి చూస్తుందని అన్నారు. ఎంతోమంది రైతులు రుణభారంతో ఆత్మహత్య చేసుకున్న రైతుల రుణాలను రద్దు చేయని ప్రభుత్వాలు బడా కార్పొరేట్ల 14 లక్షల కోట్ల అప్పులను మాత్రం రద్దు చేశారు ఇదీ ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధని అన్నారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరను ప్రకటించడం లేదని ఇటువంటి ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుగుతున్న గ్రామీణ భారత్ బందులో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పట్టణకళాసి సంఘం అధ్యక్షులు భోగాది అప్పలస్వామి మాట్లాడుతూ ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లని తీసుకొచ్చారని ఇవి కార్మికుల శ్రమను ఫ్యాక్టరీ యజమానులు దోపిడీ చేసే విధంగా ఉన్నాయని వీటిని రద్దు చేయాలని, కనీస వేతనాన్ని 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అన్ని పంటలకు సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు 50 శాతాన్ని కలిపి కనీస మద్దతు ధర లభించేలా చట్టం చేయాలని,కౌలు రైతులతో సహా రైతుల రుణాలన్నింటినీ మాఫీ చేయాలని,విద్యుత్ చట్టసవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని.వ్యవసాయ ఆధారిత పరిశ్రమలన్నింటిని పునరుజ్జీవింప చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 16న గ్రామీణ బంద్

ఏపీ రైతు సంఘం(సీపీఐ అనుబంధ) జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తున్న విధానా లను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపుమేరకు ఈనెల 16న గ్రామీణ బంద్ చేపట్టనున్నట్లు సీపీఐ అనుబంధ ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది కృష్ణ, సహాయ కార్యదర్శి షేక్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మట్టా వీరభద్రరావు, కాంగ్రెస్ నాయకులు వెలుచూరి గోపి ప్రకటించారు. ఎస్.కోట సీపీఐ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ, రవాణా, బ్యాంకులు, ఎల్.ఐ.సి తదితర సంస్థలన్నిటిని అదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు కేంద్రం అప్పచెప్ప చూస్తోందని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లు తెచ్చిందని, రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసినా మరొక రూపంలో వాటిని అమలుపరచచూస్తోందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యావసర వస్తువులన్నింటిపైన జీఎస్టీ పేరుతో పన్నులు పెంచిందన్నారు. గత పదేండ్లలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల అదానీ, అంబానీలు " ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఒక లక్షా యాభైవేల మంది బలవన్మరణం పాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి మరింత ద్రోహం చేసిందని, ప్రత్యేక హెూదాను నిరాకరించిందని తెలిపారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీ అమలుచేయడం లేదు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్వాసితుల నష్టపరిహారం, పునరావాసం తనకు సంబంధం లేదంటుంది. రైల్వే జోన్ కి ఎగనామం పెట్టిందన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వకపోగా తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రాల హక్కులను హరించివేస్తోంది. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తోంది.. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల రుణాలు మాఫీచేయాలి, కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలి, కనీస వేతనం రూ.26 వేలు అమలుచేయాలి, ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లు కేటాయించి, 200 రోజులకు పెంచాలి, వేతనం రూ. 600లు పెంచాలి. 2 పూటల పని. ఆన్లైన్ మస్టర్ రద్దుచేయాలి, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టపరచాలి, స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలి. భూహక్కుల చట్టం 27/23ను ఉపసంహరించాలి. చుక్కల భూములు, బంజరు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టుకు నిధులు, నిర్వాసితులకు పూర్తి పునరావాసం, నష్టపరిహారం ఇవ్వాలి. బంజరు భూములకు కూడా చట్ట ప్రకారం పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి. రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల భీమా పథకం పెట్టాలి. సాగులో ఉన్న కౌలు రైతులకే నష్టపరిహారాలు, భీమా సౌకర్యం ఇవ్వాలి. అటవీ హక్కుల చట్టం సవరణలు ఉపసంహరించాలి. ఆదివాసుల హక్కులను కాపాడాలి. కృష్ణాజలాల పంపిణీలో రాష్ట్ర హక్కులు కాపాడాలి. ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా వెంటనే ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు.

అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలను జరుపకూడదని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సుప్రీంకోర్టు గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాల మేరకు పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపకూడదని తెలిపారు. అనుమతులు పొందిన రీచ్ లలో కూడా పర్యావరణానికి సంబంధించిన అన్ని అనుమతులు పొందిన తరువాత మాత్రమే ఇసుక తవ్వకాలు జరుపాలని తెలిపారు. జనవరి 4వ తేదీన జిల్లాలో నాలుగు రీచ్ లకు అనుమతులు ఇవ్వడం జరిగిందని వారు రాష్ట్ర స్థాయిలో అన్ని అనుమతులు పొందిన తరువాత మాత్రమే ఇసుక తవ్వకాలకు అనుమతించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నదీపరివాహన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అధికారులు తరచు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి 2023 సంవత్సరం లో 50 కేసులు, ఈసంవత్సరం ఇప్పటివరకు2కేసులు నమోదుచేయడం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు, ఆర్.టి.ఒ. సి.మల్లిఖార్జునరెడ్డి, నీటిపారుదల శాఖల అధికారులు హాజరైనారు.

పలు చోరీ కేసుల్లో జగదీష్‌కి 8 నెలల జైలు

విశాలాంధ్ర-మక్కువ: మనం జిల్లా మక్కువ మండలంలో 2019 సంవత్సరంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మక్కువ కాశీ విశ్వేశ్వర ఆలయం ములక్కాయ వలసలో గత ఏడాది పలు చోరీ కేసుల్లో నిందితుడు గొడబ జగదీష్‌పై అప్పటి మక్కువ ఎస్ఐ షేక్ శంకర్ కేసు నమోదు చేశారు. మక్కువ జంగాల వీధికి చెందిన చిన్న గొడబ జగదీష్ రాము(25)ను అరెస్ట్ చేశారు. దొంగతనం జరిగిన వస్తువులను అతడిని నుండి రికవరీ చేశారు. సాలూరు జెఎఫ్ఐఎం త్వరలో విచారణ జరిగింది. పై ముద్దాయి పై నేరం నిరూపణ కావడంతో సాలూరు మెజిస్ట్రేట్ కే రమేష్ 8 నెలలు జైలు శిక్షతో పాటూ రూ.500 జరిమానా విధించారు.

మాఘహేలా శ్రీ సూర్యవైభవం ప్రారంభం

శ్రీ పంచమి సందర్భంగా సాముహిక అక్షరాభ్యాసాలు

విశాలాంధ్ర-బెలగాం: మాఘహేలా శ్రీ సూర్యవైభవ వార్షికోత్సవం సందర్భం గా బుధవారం మొదటిరోజు సౌరయాగశాలలో సుప్రభాతసేవ, ప్రాతఃకాలార్చన, విఘ్నేశ్వర పుణ్యాహవాచనం, పరిషత్, కృచ్ఛత్రయం, పంచగవ్య ప్రాశన, రక్షాసూత్రధారణ, ఆచార్యాది ఋత్విక్ వరుణ, పాలికాస్థాపన, అఖండ దీపస్థాపన, అగ్నిప్రతిష్ఠాపన, కుండమంటప సంస్కారం, శాలావిహరణాదులు, యోగినీ, క్షేత్రపాలక, వాస్తు నవగ్రహ మంటపసహిత, సర్వతో భద్రమండల, సౌరయంత్రార్చనలు నిర్వహించామని యగాద్వర్యులు అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి తెలిపారు. శ్రీపంచమి సందర్భంగా సాముహిక అక్షరాభ్యసాల అనంతరం మహా సరస్వతి, లక్ష్మీగణపతి, మేధాదక్షిణామూర్తి మూలమంత్ర హవనములు, యాగాంతర్గత ప్రత్యేక మంత్రహెూమములు జరిగాయని నరహరి శాస్త్రి తెలిపారు. ప్రదోషకాలంలో అష్ట దిగ్బలిహరణ, శ్రీసూర్య పీఠంలో వేంచేసియున్న సకల దేవతలకు సాయంకాల అర్చనలు, మూలమంత్ర హవనములు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి వేమకోటి వివేకానంద్, జా.సూ.శర్మ, దా. ఉమాశర్మ, ధరణీ శర్మ, అర్.కె శర్మ వైదిక సహకారం అందించారని యాగాద్వర్యులు అన్నారు.

తనిఖీలు విస్తృతంగా పెంచాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: సాధారణ ఎన్నికల నేపద్యంలో గంజాయి, మద్యం, డగ్స్, డబ్బు రవాణాను నిరోదించుటకు తనిఖీలు పెంచాలని కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జిల్లా లో గంజాయి సాగు,రవాణా నిరోదించుటకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రవాణా నియంత్రణకు తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పోలీసు,ఎక్సైజ్,రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా పాఠశాలలు మరియు కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నిత్యం వారిని పరిశీలిస్తూ ఉండాలని విద్యాశాఖ, హాస్టలు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో మూధు చెక్ పోస్టులు ఏర్పాటుచేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల నేపద్యంలో గంజాయి, మద్యం, డగ్స్, డబ్బు రవాణాను నిరోదించుటకు అన్ని చర్యలు తీసుకోవడర జరుగుతుందని తెలిపారు. గంజాయి రవాణా చేసే వారిపై కఠినమైన సెక్షన్లు అమలవుతాయని, బెయిలు కూడారాదని కావున ఎవరూ కూడా అటువంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన వద్దని తెలిపారు. అంతరాష్ట్ర బస్సు సర్వీసులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అక్రమ సంపాదనకు ఆశపడి కేసులలో ఇరుక్కోవద్దని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిని మాదకద్రవ్యాలు బారినపడకుండా కాపాడుకోవాలని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లా అటవీశాఖాధికారి జి.ప్రసూన, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి. జగన్నాధం, జిల్లా ప్రజారవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, ఆర్.టి.ఒ. సి.మల్లిఖార్జున రెడ్డి, బి.సి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, ఎక్సైజ్, అధికారులు హాజరైనారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై జెఎసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్జీఓ పిలుపు మేరకు పార్వతీపురం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలకు బుదవారం నుండి శ్రీకారం చుట్టినట్లు ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ మన్యం జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు జిబిఆర్ఎస్ కిషోర్ తెలిపారు. ఇప్పటికే జిల్లా అధికారులకు వినతి పత్రాన్ని అందజేశామన్నారు. బుదవారం కార్యక్రమంలో బాగంగా నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన వారు నిరసన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించారు.15,16 తేదీల్లో మధ్యాహ్న భోజన సమయం లో నిరసనలు చేపట్టడం 17న ర్యాలీలు నిర్వహణ,20న కలెక్టర్ ఆఫీసుల ముందు నిరసనలు చేయడం ఈనెల 27న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామన్నారు. మంగళవారం జరిగిన చర్చలు కేవలం ఛాయ్ పే చర్చలు అన్నట్టు సాగాయన్నారు.ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వంతో 11 సార్లు సమావేశాలు జరిగాయని,ఒక్కఅడుగు కూడా ప్రభుత్వం ముందడుగు వేయడం లేదన్నారు. డిఏలు, పీఆర్సీ మాట దేవుడెరుగు.. కనీసం ఉద్యోగుల జిపిఎఫ్, ఏపీ జిఎల్ఐ, సరెండర్ లీవ్ నిధులు ఎంత పెండింగ్ ఉన్నాయన్నది తెలపడం లేదన్నారు. డిఏ బకాయిలు 8వేల కోట్ల రూపాయలు ఉన్నాయని, పి ఆర్ సి ఎరియర్స్ 7 వేల కోట్ల రూపాయల న్నాయన్నారు. వచ్చే జూన్, ఆగస్టులో ఇస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీ జిఎల్ఐ బకాయిలు వెయ్యికోట్లు రూపాయలు ఉన్నాయని మేముచెబుతుంటే, మూడు వందల కొట్లేఅని ప్రభుత్వం చెబుతోందన్నారు. సరెండర్ లీవ్ బకాయి బిల్లులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయన్నారు.హెల్త్ కార్డులు దిక్కులేదని, సి పి ఎస్ రద్దు అతీగతీ లేదన్నారు. ఐ ఆర్ పై కూడా క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. 30ఏళ్ల నుండి చూస్తున్నామని,ఏరాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంతిలా ఉద్యోగులు.. ఉపాధ్యా యులని.. పెన్షనర్ లను చిన్న చూపు చూసిందీ లేదన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని చెప్పారు. ఆయనతో పాటు ఉద్యోగ సంఘాలు నాయకులు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు.

మున్సిపల్ పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ 1 సామల

విశాలాంధ్ర-పార్వతీపురంటౌన్ : మున్సిపల్ పరిధిలో గల కే ఎస్ ఎం, బైపాస్ కాలనీ మున్సిపల్ పాఠశాలలను ఎంఈఓ 1 సామల సింహాచలం బుధ వారం సందర్శించారు. టీచర్ల డైరీలను, లెసన్ ప్లాన్స్ ను తనిఖీ చేశారు.వర్క్ బుక్స్ పరిశీలించి, విద్యార్థుల కు చేతి రాత దస్తూరీగా ఉండేందుకు మెళకువలు బోధించారు. విద్యార్థుల అభ్యసనా సామర్ధ్యాలను పరిశీలించి, విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని,విద్యా ప్రమణాలు మెరుగు పరచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారా లోకేష్ బాబు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు

ఇంచార్జి విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: బుదవారం పార్వతీపురం నియోజక వర్గంలో జరిగిన టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ సభను విజయవంతం చేసిన టీడీపీ, జనసేన శ్రేణులకు,నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర తెలిపారు. సమావేశ అనంతరం ఆయన మాట్లాడుతూ అంతా కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని మూడు మండలాలు, పార్వతీపురం పట్టబం నుండి పెద్దఎత్తున తరలివచ్చిన నాయ కులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, అభిమానులకు, క్లస్టర్, బూతుఇంచార్జిలు అందరికీ ఆయన పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సహాన్ని ఎన్నికలు జరిగేవరకు ఉండాలని, ఎన్నికలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు జనసేన సమన్వయ కర్త ఆదారు మోహనరావు పలువురునాయకులు పాల్గొన్నారు.

కృషిస్కూల్లో సరస్వతి విగ్రహం వద్ద అక్షరాభ్యాస కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బగ్గందొర వలస-గెడ్డలుప్పి కూడలిలో ఉన్న కృషి విధ్యానికేతన్ లో బుదవారంనాడు వసంత పంచమి సంధర్భంగా సరస్వతిదేవీ విగ్రహంవద్ద అక్షరాబ్యాసం కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. పిల్లలు మరియు ఉపాధ్యాయులు కలిపి భక్తిశ్రద్దలతో సరస్వతీదేవిను పూజించి, పిల్లలు అందరిపై జ్ఞానసరస్వతి ఆశీస్సులు ఉండాలని పూజలను నిర్వహించారు.పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసంను చేసినట్లు కరస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు,విధ్యార్థులు పాల్గొన్నారు.

లిడికివలసలో విత్తన గుళికల తయారీ విధానంపై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని లిడికివలస గ్రామంలో బుదవారంమర్రిసీతారాందొర పొలంలోని ప్రకృతి వ్యవసాయ పద్దతిలో విత్తన గుళికలు తయారు చేయడంపై జిల్లా డిపిపి మంతిని మానస, ఎస్ఎఫ్ఏ శారదలు అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మనం ప్రకృతి వ్యవసాయ పద్దతిలో విత్తన గుళికలు తయారు చేసుకోవాలని, ఈవిధంగా తయారు చేసుకోవడం వల్ల విత్తనాలు పురుగులు, చీమలు, పక్షులు తినకుండా భద్రంగా ఉంటాయన్నారు .పొడి దుక్కులలో ఈవిత్తనగుళికలు చల్లుకోవచ్చని,తేమ శాతంనిల్వఉంచి, వర్షాలు పడేటప్పుడు మొలకలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈవిధంగా విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో మెంటర్ పి.అనురాధ, సీఆర్పీ ఉర్లక నాగార్జున, ఎఫ్ఎస్ మురళి ఎంపీటీసీ వి.సుందరరావు రైతులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మిపురం : మోడీ ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16 న పారిశ్రామిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ, రైతుల పంటలకు కనీస మద్దతు ధర చెల్లించి ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలని అన్నారు. భూ హక్కు చట్టం 2022ను, అటవీ హక్కుల చట్టం సవరణలను ఉపసంహరించాలని, విద్యుత్తు చట్ట సవరణ బిల్లును ఉపసంహరించి స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని అన్నారు. ముఠా ఆటో మోటార్ బిల్డింగ్ తోపుడు బండ్లు మొదలగు అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం వివో ఏ తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అలాగే నూతన పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2014 విభజన చట్టంలో పేర్కొన్న హామీలను తక్షణమే అమలు చేసి విశాఖ స్టీల్ ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. అలాగే అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాన్ని 26,000 గా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మండంగి రమణ, బి. ఆదితో, ఎం సన్యాసిరావు, బి. శంకర్రావు, ప్రజానట్యమండలి జిల్లా కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు, సర్పంచ్ బి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు

జ్ఞాన సరస్వతి ఆలయంలో పోటెత్తిన భక్తులు
ఘనంగా శ్రీ పంచమి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : చదువుల తల్లి సరస్వతి అమ్మవారి (శ్రీ పంచమి) సందర్భంగా బుధవారం తెల్లవారుజాము నుంచి ఎస్వీఎన్ నగర్లో గల జ్ఞానసరస్వతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. ఛత్తీస్‌ఘడ్, ఓడిస్సా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి తమ పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సుమారు 40 వేల మందికి పైగా అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందుల జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టారు. శారదా సేవా సంఘం ప్రతినిధులు గుడిశా శివ, శ్రీనివాస్, చెరుకూరి శ్రీధర్ల ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. భక్తులకు ఉచితంగా మజ్జిగ,మంచి నీరు, అన్నదాన కార్యక్రమాలనునిర్వహించారు.

దామోదరం సంజీవయ్యకు జేసీ, డీఆర్వో ఘన నివాళి

విశాలాంధ్ర-విజయనగరం: మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కు ఘనంగా నివాళు లర్పించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం సంజీవయ్య జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంజీవయ్య దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులు చదివి వినిపించారు. కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి 14, 1921లో జన్మించిన సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా తన 39 సంవత్సరాల అతి చిన్న వయసులోనే సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఎఐసిసి అధ్యక్షులుగా రెండుసార్లు పనిచేయడమే కాకుండా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా కూడా విశిష్ట సేవలను అందించారని చెప్పారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య, నిరాడంబరతకు మారుపేరుగా నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయులయ్యారని పేర్కొన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశాఖ డిప్యుటీ డైరెక్టర్ రామానందం, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ విశ్వేశ్వరరావు, ఎపిఎంఐపి పిడి లక్ష్మీనారాయణ, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమశాఖతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడుబండి కోసం పనిచేయలేం

-ముఖ్యమంత్రిని కలిసి స్పష్టం చేసినట్టు తెలిపిన ఎమ్మెల్సీ రఘురాజు
గత రెండేళ్లుగా ఎమ్మెల్యే ప్రవర్తనతో కార్యకర్తలు, నాయకులు విసిగిపోయారని వెల్లడి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎమ్మెల్యే కడుబండి ఈసారి గెలిచే పరిస్థితి లేదని, ఆయనకు టిక్కెట్ ఇస్తే ఈ ఎన్నికల్లో పనిచేయలేమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విజయవాడలో కలిసి స్పష్టం చేసినట్టు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలియజేశారు. ఎస్.కోట మండలం, రేవళ్ళపాలెం గ్రామంలో గల శ్రీకోటమ్మతల్లి ఆలయం లో అమ్మవారిని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు తనను కలిసిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ తాను నిన్న విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు వివరించినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే ప్రవర్తనతో నియోజకవర్గంలోని కార్యకర్తలు విసిగిపోయిన విషయం, కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు, ఎమ్మెల్యే వలన నియోజకవర్గంలోని పార్టీకి జరిగిన నష్టం,

నియోజకవర్గంలో గల చాలామంది ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ప్రవర్తనను పలుమార్లు పార్టీ పెద్దలదృష్టికి తీసుకువెళ్ళినా సరే పరిస్థితిలో మార్పు లేకపోవడం, ఆయన అభ్యర్థిత్వముతో పార్టీ గెలిచే అవకాశములు లేని కారణం దృష్ట్యా తాము ఆయనకోసం పనిచేయలేమని ముఖ్యమంత్రికి వివరించానని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎంపిపి నంది సోమేశ్వరరావు, స్థానిక సర్పంచ్ జె.కృష్ణమ్మ, సీతారాంపురం ఎంపిటిసి గుమ్మడి సన్యాసప్పదు, గోపాలపల్లి వార్డు మెంబర్ రంధి గణేష్, మాజీ సర్పంచులు మామిడిపల్లి రమణ, వశి వెంకటరావు, చామలాపల్లి బుజ్జి, పోతనాపల్లి పోతయ్య, వీరనారాయణం మాజీ ఎం.పి.టి.సి బోజంకి గోవింద, నాయకులు రామకృష్ణ, సతీష్, కిట్టు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లలకు, గర్భిణులకు వ్యాక్సినేషన్

విశాలాంధ్ర-వంగర: వంగర మండలం వంగర గ్రామం అంగన్వాడి టు సెంటర్లో బుధవారం గర్భిణీలకు బాలింతలకు,ఇటీవల జన్మించిన పిల్లలకు వ్యాధినిరోధక శక్తి పెంచే వ్యాక్సిన్ ను హెల్త్ సిబ్బంది వేశారు. బుధవారం మండల కేంద్రం వంగర గ్రామంలో అంగన్వాడి టు సెంటర్ లో గర్భిణీలకు,బాలింతలకు ఇటీవల జన్మించిన పిల్లలకు వ్యాధి నిరోధిక వ్యాక్సిన్ రోటా,పెంటా,ఓపీవీ,ఐపీవీ, మీజిల్స్, విటమిన్ ఏ గర్భిణీలకు టీ టీ వ్యాక్సిన్ ను క్రమం తప్పకుండా వేసుకోవాలని హెచ్.వి గంట తవిటమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని వారిని కోరారు. చిన్నపిల్లలకు రోటా, పెంటా, ఓపీవీ, ఐపీవీ, మీజిల్స్, విటమిన్ఏ,గర్భిణీలకు టీటీ, వ్యాక్సిన్ నుక్రమంతప్పకుండా వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ వి జి.తవిటమ్మతో ఏఎన్ఎం,ఆశావర్కర్లు,అంగన్వాడి వర్కర్స్ వర్కర్,లు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. పిల్లలకు గర్భిణీలకు వ్యాక్సినేషన్ వంగర ఫిబ్రవరి 14 వంగర మండలం వంగర గ్రామం అంగన్వాడి టు సెంటర్లో బుధవారం నాడు గర్భిణీలకు బాలింతలకు,ఇటీవల జన్మించిన పిల్లల కు వ్యాధినిరోధక శక్తి పెంచే వ్యాక్సిన్ ను హెల్త్ సిబ్బంది వేశారు. బుధవారం మండల కేంద్రం వంగర గ్రామంలో అంగన్వాడి టు సెంటర్ లో గర్భిణీలకు,బాలింతలకు ఇటీవల జన్మించిన పిల్లలకు వ్యాధి నిరోధిక వ్యాక్సిన్ రోటా,పెంటా,ఓపీవీ,ఐపీవీ, మీజిల్స్ , విటమిన్ ఏ గర్భిణీలకు టీ టీ వ్యాక్సిన్ ను క్రమం తప్పకుండా వేసుకోవాలని హెచ్.వి గంట తవిటమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని వారిని కోరారు. చిన్నపిల్లలకు రోటా,పెంటా,ఓపీవీ,ఐపీవీ, మీజిల్స్ , విటమిన్ఏ,గర్భిణీలకు టీటీ, వ్యాక్సిన్ నుక్రమంతప్పకుండా వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి జి.తవిటమ్మతో ఏఎన్ఎం,ఆశావర్కర్లు,అంగన్వాడి వర్కర్స్ వర్కర్,లు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాం అని తెలిసినా తప్పని ప్రయాణం

నిత్యం ఫుట్‌బోర్డు పై విద్యార్థులు విన్యాసాలు
రోడ్లు పై ఇష్టారాజ్యంగా నిలుపుతున్న ఆటోలు
చోద్యం చూస్తున్న పోలీసులు, అధికారులు
ప్రమాదం జగినప్పుడు మాత్రమే అధికారుల హడావిడి

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణానికి ప్రతి రోజు, వైద్యం, విద్యా, వ్యాపారం, సుధూర ప్రాంతాలకు వెళ్ళడానికి, తమ అవసరాల కోసం సుమారుగా ఒక లక్ష మంది జనాభా నిత్యం ఆటోలతోనూ, బస్సులలోను, ద్విచక్ర వాహనాలు తోనూ ఇక్కడకు వస్తుంటారు. గ్రామల నుండి రాజాం రావాలంటే ఆర్‌టీసి బస్సు సౌకర్యం తక్కువ వున్నందున ప్రతి ఒక్కరు తమ గ్రామం నుండి పట్టణానికి చేరుకొడానికి తమ అవసరాలు తీర్చుకోవడానికి వాళ్ళ కు ఉన్న ఒకేఒక్క రవాణా సౌకర్యం ఆటో ఆ ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ప్రమాదం అని తెలిసినా ప్రయాణం చేస్తుంటారు, కొన్ని సార్లు ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారు. తమ కుటుంబాల్లో శోక సముద్రంలో ముంచి కుటుంబాలు వీధిపాలు అవ్వుతున్నాయి. రాజాం పట్టణంలో ఉన్న వివిధ విద్యా సంస్థలలో చదువు కోసం విద్యార్థులు తమ గ్రామాల నుండి ఆర్ టీ సి బస్సు లలో వస్తుంటారు. వచ్చినప్పుడు బస్సు లోపలికి వెళ్లకుండా బస్సు ఫుట్ బోర్డు పైన బుక్స్ తో ఉన్న బ్యాగ్ ని భుజానికి పెట్టుకొని ఫుట్ బోర్డు పైనే యాలబడుతూ విన్యాసాలు చేస్తుంటారు. బస్సు కండక్టర్ చెప్పినా లెక్క చెయ్యరు. విద్యార్థులు. ఇలా బస్సు ఫుట్ బోర్డు పై యాలబడుతున్న విద్యార్థి బ్యాగ్ కి పక్క నుండి వెళ్ళే వాహణాలకి ఉన్న ఉక్కులు మరే ఇతర వాటికీ విద్యార్థి బ్యాగ్ తగిలితే వాహనం ఈడ్చుకుంటూ పోవడమే కాదు, వాటి చక్రాల కింద పడి ప్రాణాలు పోవడం జరుగుతుంది. బస్సు ఫుట్ బోర్డు పై ప్రయాణం చేస్తున్న విద్యార్థిలను పోలీసులు చూసినా ఇక్కడ ఎటువంటి చర్యలు తీసుకోరు. కనీసం అలాంటి వారికీ ఫుట్ బోర్డు ప్రయాణంపై అవగాహన కల్పించడం లేదు. ఉదయం, సాయంత్రం సమయాలలో స్కూల్ విద్యార్థులు,కాలేజీ విద్యార్థులు, ఉద్యోగస్తుల తో ఎక్కువ రద్దిగా ఉంటుంది. ఈ సమయాలలో బస్టాప్‌ల్లో అడ్డదిడ్డంగా ఆటోలను నిలబెట్టి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు మధ్యలో ఆటోలు నిలపడం చేస్తున్నా వారిపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో ఆటోవాళ్ళు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. అసలే గుంతల రోడ్లు దానికి తోడు భారీ వాహనాలు రాకపోకలు, ట్రాఫిక్ తో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంత తతాంగం పోలీసులు కళ్ళ ముందు జరుగుతున్నా పోలీసులు చూసి చూడనట్లు వ్యహరిస్తుంటారు. ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయినప్పుడు అటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, హడావిడి చేసి ప్రమాదాలు జరగ కుండా చర్యలు తీసుకోవాలని అంటుంటారు. కొద్దీ రోజులు నిబంధనలు పాటిస్తారు తరువాత యధా రాజా తధా ప్రజా అని నిరూపించు కుంటారు.

సీతం లో పుల్వామా సంస్మరణ సభ, వసంత పంచమి పూజ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని పూజా సభను నిర్వహించడం జరిగింది.ప్రస్తుత నేపథ్యంలో సనాతన భారత విలువలు మరుగున పడిపోతున్నాయని వాటిని పునర్దించవలసిన అవసరం ఎంతైనా ఉందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెలపాక వెంకటలక్ష్మి అన్నారు. ఇదే సందర్భంలో భారత జాతి మర్చిపోలేని బాధాకరమైన పుల్వామా దాడి సంఘటనను గూర్చి వివరిస్తూ సీతం కళాశాల చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కోనాడ సత్యనారాయణ భారత సైనికుల సేవా నిరతి నిస్వార్ధ భావన అనన్య సామాన్యమనీ,సైనికుల కుటుంబాలకు సానుభూతిని ఆదరణను అందించడం అందరి గురుతర బాధ్యతన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఫ్యామిలీ పేస్ట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ చైతన్య కామాక్షి నగర్ బ్రాంచ్ లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫ్యామిలీ పేస్ట్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస రావుమాట్లాడుతూ పిల్లలపై తల్లిదండ్రులకు ఉన్న ప్రేమానురాగాలు గురించి వివరించారు.మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం జ్యోతి పిల్లలకు తల్లిదండ్రులకు ఉన్న అనుబంధం గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు డీన్ జామి చిన్న, త్రినాధనాయుడు, కెపిఎస్ పంతులువిద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎంపీ బెల్లాన, ఇంచార్జి రాజేష్

విశాలాంధ్ర. రాజాం : రాజాం పట్టణంలో త్వరలో ప్రారంభం కానున్న నూతన ఆర్టీసీ కాంప్లెక్స్ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇస్తున్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన.చంద్రశేఖర్, రాజాం నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇన్చార్జి డా. తలే. రాజేష్, అలాగే రాజాం పట్టణం బొబ్బిలి రోడ్డు ఆదర్శ నగర్ లో కొత్తగా నిర్మితమవుతున్న వార్డ్ హెల్త్ క్లినిక్ ని పరిశీలించిన రాజాం ఇంఛార్జి డా. తలే.రాజేష్. డా.రాజేష్ మాటలు ఆడుతూ కార్పోరేట్ హాస్పిటల్ కి దీటుగా వార్డ్ లలో,గ్రామాలలో అరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ పాలవలస.శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, ఏ.ఈ. వెంకటరమణ, మున్సిపల్ సిబ్బంది, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులతో సూర్య నమస్కారాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో విజయనగరం మన్యం జిల్లాలలో విద్యార్థులతో రథసప్తమి పండుగను పురస్కరించుకొని విద్యార్థులతో సూర్య నమస్కారాలు ఆదిత్య హృదయ పారాయణం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు టిటిడి ప్రోగ్రాం అధికారి కె శ్యాంసుందర్ తెలిపారు దీనికి సంబంధించిన ఫ్లెక్సీ బోర్డులను బుధవారం టీటీడీ కళ్యాణ మండపం ఆవరణంలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఆవిష్కరించారు ఈ కార్యక్రమాలను విజయనగరం జిల్లాలో జిల్లా పరిషత్ పాఠశాలలో మన్యం జిల్లాలో కొమరాడ మండలంలో నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు పివి నరసింహులు, ఎస్ వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - భోగాపురం : బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసారు. మండలంలో రామచంద్ర పేట గ్రామానికి చెందిన కోలా రమణ అనే వ్యక్తి వద్ద 10 క్వార్టర్ సీసాల మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేశామని భోగాపురం సి ఐ రవికుమార్ తెలిపారు.

భార్య కనుబడుటలేదని భర్త ఫిర్యాదు

విశాలాంధ్ర-భోగాపురం: భార్య కనబడుటలేదని భర్త బుధవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన మండలంలోచోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే... భోగాపురం మండల పరిధిలో గల అమటం గ్రామానికి చెందిన పాలవలస గణేష్ తన తోడల్లుడు కుమార్తె పుట్టినరోజు కార్యక్రమానికి ఫిబ్రవరి 12న అచ్చుతా పురం వెళ్ళాడు. అతను రాత్రి 8 గంటల గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. ఇంట్లో తన భార్య పాలవలస ఈశ్వరమ్మ లేకపోవడంతో తెలిసిన బంధువులు ఇళ్లల్లో, చుట్టుపక్కల గ్రామాలు వెతికినా ఆమె జాడ తెలియలేదని బుధవారం ఫిర్యాదు చేసినట్లు భోగాపురం ఇన్స్పెక్టర్ ఏ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, ఇద్దరి పరిస్థితి విషమం



విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలం సంకిలి షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో లారీ వెనక భాగంలో బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలు పాలయ్యారు. అటుగా వెళ్తున్న వారు 108 కి సమాసరం ఇవ్వగా రేగిడి 108 సిబ్బంది సంఘటనా స్థలానికి హుటహుటీన చేరుకొని మీసాల ఈశ్వరరావు ప్రధమ చికత్స చేసి పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించి అక్కడ నుంచి శ్రీకాకుళం హాస్పిటల్ కి తరలించారు.

పారిశుధ్య పనులు పరిశీలన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం ఆంజనేయపురం, వంగపల్లి పేటలో పారిశుధ్య పనులను బుధవారం విజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ చీపురుపల్లి మేజర్ పంచాయితీ ఆంజనేయపురం, వంగపల్లి పేటలో మంత్రి బొత్స సత్యనారాయణ (సత్తిబాబు), పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మా ఎంశ్రీనువాసరావు ఆదేశాల మేరకు చీపురుపల్లి మేజర్ పంచాయతీ లో 10 రోజుల నుంచి పారిశుధ్య పనులను చేపడుతున్నారని వాటిని పరిశీలించి జి.అగ్రహారంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్‌లను సైతం పరిశీలించినట్టు వంశీకృష్ణ తెలిపారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, ఇప్పిలి తిరుమల, కోసిరెడ్డి రమణ, కర్ణపు ఆదినారాయణ, మంగళగిరి శ్రీను,పార్టీ నాయకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు



విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వెలసి ఉన్న జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమిని పురస్కరించుకొని ఈరోజు పిల్లల కు అక్షరాభ్యాసం చేయించేందుకు మంచి దినం కావడంతో 286 మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ అర్చకులు రంప రామచంద్ర శర్మ, అనువంశిక ఆలయధర్మకర్త వానపల్లి నర్సింగరావు, ఈవో కేశవరావు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాటు చేశారు.

ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని జేసీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రెవెన్యూ డివిజనల్ అధికారిణి సాయిశ్రీ కి ఏపీ జెఎసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సరెండర్ లీవులు మంజూరు చేయాలని, మెడికల్ రియంబర్స్మెంట్, ఏపీ జి ఎల్ ఐ సి, డి ఎ ఏరియాస్, జిపిఎఫ్ తదితర పెండింగ్ బకాయిలను, తక్షణమే చెల్లించాలని, పిఆర్సి అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమములో జె.ఎ.సి.కార్యదర్శి రామారావు సభ్యులు. ఉపాధ్యాయ సంఘాలు నుండి జె.సి.రాజు, జలవనరుల శాఖ నుండి గొల్లపల్లి.రామారావు. మెడికల్ డిపార్టు మెంటు నుండి కె.కర్ణ. బలరాం సుగర్ కెన్ డిపార్టుమెంటు నుండి బంకురు.ప్రసాద్, గవర్నమెంట్ ఐ.టి.ఐ. నుండి రామసత్యం. యుగంధర్. రామలప్పడు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు వితరణ

విశాలాంధ్ర-గరివిడి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండలక్ష్మీపురం గ్రామంలో ఈరోజు పదవతరగతి విద్యార్థులకు తల్లిదండ్రులు సమావేశంలో పబ్లిక్ పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించుటకు తగు సూచనలు, సలహాలు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ పాండ్రంకి కామేశ్వరరావు విద్యార్థులకు 4వేలు విలువైన పరీక్ష సామగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పివి బాబురావు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మెళకువలతో కూడిన విద్యను అందించాలి

మండల విద్యాశాఖాధికారి బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ: పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మేలుకువలతో కూడిన విద్యను అందించి ఉన్నత శిఖరాలను అవరోధించడానికి తోడ్పడాలని మండల విద్యాశాఖ అధికారి బాల్ భాస్కరరావు ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని బానాది మండల పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి బాల భాస్కరరావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను, టాయిలెట్స్,తరగతి గదులను, విద్యార్థుల వర్క్ పుస్తకాలను పరిశీలించారు.అలాగే తెలుగు ఇంగ్లీష్ గణితంలో విద్యార్థుల సామర్థ్యాన్ని,ప్రతిభను పరిశీలించారు.పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.అలాగే మధ్యాహ్నం భోజనం పథకం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఆర్పిలు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలగ సామాజిక వర్గ ఉత్తరాంధ్ర పాదయాత్ర కు విజయనగరం లో విశేష స్పందన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తెలగ సామాజిక వర్గ ఉత్తరాంధ్ర పాదయాత్ర కు విజయనగరం లో విశేష స్పందన లభించింది. పాదయాత్ర నగర శివారు దాసన్నపేట ప్రాంతానికి చేరుకోవడంతో సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు అధిక సంఖ్యలో వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ పాదయాత్ర నిర్వహిస్తున్న పల్లంట్ల వెంకట రామారావు (పి.వి.ఆర్.ను) కోట కూడలి వద్ద గజమాలతో సత్కరించారు. కోలాటం, తప్పెట గుళ్ళు, కర్రసాము, పులి వేషాలు ఈ పాదయాత్ర కు ముందు నడిచాయి. కోట కూడలి వద్ద పి.వి.ఆర్. మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తెలగ కులస్తులను బి.సి. జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ లు కారణంగా తెలగా విద్యార్థులకు ఉద్యోగాలు రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నేత పూసపాటి అతిథి గజపతి రాజు ఈ పాద యాత్ర కు సంఘీబావం తెలిపారు. పి.వి.ఆర్.ను సత్కరించారు. అనంతరం పాదయాత్ర మూడులాంతర్లు, గంటస్తంభం, కన్యకా పరమేశ్వరి కోవెల జంక్షన్, రైల్వే స్టేషన్, వీటి అగ్రహారం, వై జంక్షన్ మీదుగా చిన్నాపురం చేరుకుంది. ఈ పాదయాత్ర లో డాక్టర్ ఆర్.అప్పారావు, పెద్ది లక్ష్మీనారాయణ, కోలా నారాయణ అప్పారావు, పుప్పాల అప్పలరాజు, మాత గాయత్రి, మాతా బుజ్జి, చిక్కాల శశిభూషణరావు, సుంకర సూర్యనారాయణలతో పాటు వందలాది మంది తెలగ సామాజిక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు ఇన్‌స్పైర్ అవార్డులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఇన్‌స్పైర్ మానక్ అవార్డులు గెలుపొందారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సింగారపు భవ్యశ్రీ, కసిరెడ్డి జ్యోతిక ఇటీవల నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, అవార్డులు గెలిచారు. దోమలను చంపే అధునాతన యంత్రం ప్రాజెక్టు రూపొందించినందుకు భవ్యశ్రీకి, ఆటోమేటిక్ ఫిష్ ఫీడర్ సిస్టం ప్రాజెక్టు రూపకల్పనకు జ్యోతికకు అవార్డులు వచ్చాయి. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రమా మోహిని, సైన్స్ టీచర్స్ జి జ్యోత్స్న, కేవైవి లక్ష్మి, సీహెచ్ వి సుమలత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

మాట నిలబెట్టుకున్న జగనన్నకు అండగా నిలవాలి

ఎస్.కోట మండల వైయస్సార్ ఆసరా సంబరాలలో ఎమ్మెల్యే కడుబండి..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మహిళా సాధికారత లక్ష్యంగా మహిళలు ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా బలోపేతం చెయ్యడం కోసం అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట తప్పకుండా స్వయం సహాయక సంఘాలకి రుణమాఫీలు చేసి మాట నిలబెట్టుకున్న జగనన్నకు అండగా నిలవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మహిళలకు పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలోని ఆకులడిపో ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన వైయస్సార్ ఆసరా సంబరాలలో ఎమ్మెల్యే కడుబండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్కా చెల్లెమ్మల కోసం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వైయస్సార్ ఆసరా నాల్గవవిడత నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఎస్.కోట మండలంలో గల మొత్తం 1312 స్వయం సహాయ సంఘాలలో గల 14,255 మంది మహిళలకు సుమారుగా 7 కోట్ల 82 లక్షల 90 వేల 9 వందల 67 రూపాయలను (7,82,90,967/-) మీ ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. కరోనా వంటి మహమ్మారి వల్ల రెండు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అల్లకల్లోలంగా ఉన్నా కూడా ఇచ్చిన మాట ప్రకారం జగన్మోహన్ రెడ్డి కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతి ఏడాది కూడా చెప్పిన సమయానికి మీ మీ ఖాతాలలో క్రమం తప్పకుండా జమ చేయడం జరుగుతున్నదన్నారు. ఇదంతా కూడా జగనన్నకు అక్కా చెల్లెమ్మలైన మీ మీద ఉన్నటువంటి అమితమైన ప్రేమ వల్లనే చేస్తున్నారన్నారు. మహిళలు ఎందులోనూ తీసిపోకూడదని వారు ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు.

మహిళా సాధికారత లక్ష్యంగా జగనన్న పనిచేస్తున్నారని మళ్లీ జగనన్నని సీఎంగా గెలిపించుకోడానికి మన అందరం సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, రాష్ట్ర ఫోక్ కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, జామి మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవి, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, ఎస్.కోట పట్టణ అధ్యక్షుడు రెహమాన్, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, కొట్టాం శనాపతి చంద్రరావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహసారధులు, మహిళలు, పొదుపు సంఘాల అక్కా చెల్లెమ్మలు, అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజి: 3

విజయనగరం
పార్వతీపురం మన్యం

గురువారం 15 ఫిబ్రవరి 2024

మినిస్టీరియల్ ఉద్యోగ సంఘ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లా పరిషత్ నిధుల సుమారు తొమ్మిది లక్షల రూపాయలతో ఆధునికరించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినీస్టోరియల్ ఉద్యోగుల సంఘం విజయనగరం శాఖ భవనాన్ని జిల్లా పరిషత్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ప్రారంభించారు. అనంతరం మెంటాడ మండలానికి చెందిన మీసాలపేట గ్రామంలో వినికిడి సమస్యతో బాధపడుతున్న నలుగురు వృద్ధులకు హియరింగ్ ఎయిడ్ మిషన్లను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాజ కుమార్, పంచాయతీ రాజ్ మినీ స్టోరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర ప్రజలకు టీడీపీ అండగా ఉంటుంది

- శంఖారావంసభలో టీడీపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- ఎమ్మెల్యే జోగారావును అవినీతిరావుగా పేర్కొన్న లోకేశ్
- అవినీతిపరుల వివరాలు రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్న

విశాలాంధ్ర - పార్వతీపురం : ఉద్యమాల పోరాటగడ్డ పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలకు టీడీపీ ఎల్లప్పుడూఅందుబాటులో ఉంటుందని, ప్రభుత్వ స్థాపన తరువాత అభివృద్ధికి పెద్దపీట వేస్తామని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. బుధవారంనాడు పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం నియోజక వర్గంలోని వెంకమ్మపేట- చినబొండపల్లి మధ్యలో జరిగిన శంఖారావం బహిరంగ సభలలో ఆయన ప్రసంగించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరో 60 రోజుల్లో రానున్న టీడీపీ ప్రభుత్వంతో ఉత్తరాంధ్రను అభివృధి చేస్తామన్నారు. యువతని మోసంచేసిన జగన్ రెడ్డి నేడు సర్వీస్ కమిషన్, డి.ఎస్సీల పేరిట

నోటిఫికేషన్ విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సిద్ధం అంటూ ప్రకటనలు, సమావేశాలు నిర్వహిస్తున్న జగన్ మరలా అవినీతిని చేయడానికి సిద్ధపడు తున్నారన్నారు. రాష్ట్రంలో డయేరియా వ్యాపించిన ఆయన కనీసం చలించలేదన్నరు. ఆనాడు చంద్రబాబు ప్రభుత్వంలో తులసి మొక్కగా ఉండే ఆరోగ్యశాఖ మంత్రి నేడుగంజాయి మొక్కగా తయాం యారన్నారు. జగన్‌కు సినిమాపిచ్చి ఉందని, ఆయన పిట్టల దొర ని, కటింగుల-ఫిటింగుల మాస్టారుగా వర్ణించారు. వైఎస్సార్సీపీలో ఎంపీల అవినీతిని వర్ణించారు. పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావును అవినీతిరావుగా వర్ణించారు. ఎమ్మెల్యే జోగారావు అవినీతిని వివరించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో విజయనగరం జిల్లాలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన 50హామీలలో ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని తెలిపారు. అన్నింటిలో బాదుడే బాదుడు తప్ప జరిగిన అభివృద్ధి లేదన్నారు. ఇసుక మాఫియా, మద్యం మాఫియా వంటి కార్యక్రమాలు తప్ప వైఎస్సార్సీపీలో జరిగిన అభివృద్ధి లేదన్నారు. జగన్ అంటే జైలుకు గుర్తుకు రాగా, బాబు అంటే ఒక బ్రాండని, జగన్ ప్రిజనరీ అయితే, బాబు విజనరనీ, పెత్తందార్ల కోసం జగన్ ఆలోచన చేస్తే, పేదలకోసం బాబు ఆలోచన చేస్తారని తెలిపారు. బాబుపై తప్పుడు కేసులను పెట్టి 53రోజులు జైల్లో ఉంచి అప్పట్లో 270కోట్ల అవినీతని చెప్పిన ప్రభుత్వం నేడు 27కోట్లని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉత్తరాంధ్రలో భూకబ్జాలు, దోపిడీలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చంద్రబాబు - పవన్ కళ్యాణ్ లు ఉమ్మడిగా బాబు సూపర్ -6 కార్యక్రమాలని ప్రకటనచేసిన నారా లోకేష్ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి చరమగీతంపాడి టీడీపీను గెలిపించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తెలుగుదేశం- జనసేన ఉమ్మడి ప్రభు త్వంతో సాధ్యమన్నారు. ఉత్తరాంధ్రలో నిర్వహిస్తున్న శంఖారావం కార్యక్రమానికి మహిళలు, టీడీపి శ్రేణులు బ్రహ్మరథం పడుతు న్నారన్నారు. ఐదురోజుల్లో సూపర్ - 6 కార్యక్రమ కరపత్రాలను ప్రతీ ఇంటికి అంద జేయాలని కోరారు. పార్వతీ పురం కౌన్సిలర్ కోరాడ నారాయణరావు పట్టణంలో మంచినీటి సమస్యపై, ఇతర సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీ స్తున్నందున అతనిపై అక్రమకేసులు, అట్రాసిటీ కేసులు పెట్టారన్నారు. ఆయన్ని సభావేదిక మీదకు పిలిచి సంఘీ భావాన్ని ప్రకటించారు. ఎక్కువ పోలీసుకేసులు ఉన్న టీడీపి నాయకులకు ముందుగా నామినేటెడ్ పదవులను ఇస్తానని తెలిపారు. తన చేతిలో రెడ్ బుక్ ను చూపించి, దీన్ని చూసి వైఎస్సార్సీపీ నాయకుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయన్నారు. అవినీతిపరుల వివ రాలు దీనిలో నమోదు చేస్తున్నానని, ప్రభుత్వం వచ్చినవెంటనే వారి భరతం పట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ప్రతీ ఒక్కరు కష్టపడి పని చేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ జన సేన ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని రావడానికి పనిచేయాలని కోరారు. నియోజకవర్గ, మండల, గ్రామ, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, టీడీపి కుటుంబ సభ్యులు కష్టపడి పని చేయా లన్నారు. తనప్రసంగం పూర్తయ్యాక అందరిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్య క్రమంలో అరకు పార్లమెంటు అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, పార్వతీపురం నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, జనసేన ఇంచార్జి ఆదారు మోహనరావు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ లు కూడా మాట్లాడారు. లోకేశ్ కు మాజీ ఎమ్మెల్సీ జగదీష్, అరకు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి ప్రదీప్ మేమెంటో అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పాల్గొన్నారు.

తక్షణమే మధ్యంతర భృతి 30% ప్రకటించాలి

తహశీల్దారుకి వినతిపత్రం సమర్పించిన ఏపీ జేఏసీ నేతలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎన్ ఎమ్ ఆర్, డైలీ, ఫుల్ టైమ్ వర్కర్లు పని చేస్తున్నారు. 12వ పీఆర్సీ కమిషన్ వేసినప్పటికీ ఏ మాత్రం ప్రగతిలేదని, పీఆర్సీ అమలుకు చాలా గడువు కావాల్సి ఉన్నందున ప్రస్తుత నిత్యావసర ధరలు పెరిగి పోయినందున తక్షణమే మధ్యంతర భృతి (ఐ ఆర్) 30 శాతం ప్రకటించాలని ఏపీ జేఏసీ నేతలు నారాయణ మూర్తి, రాము, పెన్షనర్ల సంఘ నేతలు భైరాగిరాజు, ఏ.సూర్యనారాయణ, ఆర్.శంకరరావు, ఎన్. అప్పారావు, కె.మశీనా రావు డిమాండ్ చేస్తూ తహశీల్దార్ డి.శ్రీనివాసరావుకి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘం నేతలు మాట్లాడుతూ ఉద్యోగులు తమ సొంత డబ్బును సబ్ స్క్రిప్షన్ గా కడుతూ పి.ఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్స్, పార్ట్ ఫైనల్ దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి బకాయిలు పెండింగులో ఉన్నాయని, సరెండర్ లీవ్ ఎన్క్యాష్మెంట్, మెడికల్ రీయింబర్స్మెంట్, 11వ పీఆర్సీ, డీఏ బకాయిలు, ఉద్యోగుల టీఏ, డీఏ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగులో ఉన్నాయని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ విషయంలో నేటికీ స్పష్టత రాలేదన్నారు. ఎన్ఎంఆర్, పార్ట్ టైం, ఫుల్ టైం, ఔట్ సోర్సింగ్, ఏంటీఎస్, ఉపాధ్యాయ ఉద్యోగులుగా నియమితులైన వారందరినీ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం తప్పనిసరి పరిస్థితుల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని, ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

20వ తేదీన ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదురుగా మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈ నెల 20వ తేదీన ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదురుగా మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రారంభించ నున్నట్లు మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో మాట్లాడారు. దేశానికి స్వాతంత్రాన్ని సమపార్జించిన మహాత్మా గాంధీని మననం చేసుకుంటూ నగరంలోని ఎంజీ రోడ్డు గా పిలవ బడుతున్న ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదురుగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గాంధీ విగ్రహాన్ని నెలకొల్పడమే కాకుండా చుట్టూ ఆహ్లాదకర వాతావరణం కలిగించే విధంగా ఏర్పాట్లు చేసామన్నారు. దేశం కోసం, దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు పీల్చుకునే విధంగా అహింసా మార్గాన్ని ఎంచుకొని బ్రిటీష్ పాలకులపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి గాంధీ అని అన్నారు. అందుకే ఆయనను జాతిపితగా పిలవబడుతున్నారని అన్నారు. అటువంటి మహానుభావుడు విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలన్న సత్సంకల్పంతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సూచన సలహాలతో నెలకొల్పడం జరిగిందన్నారు. ఈనెల 20వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు గాంధీ విగ్రహాన్ని ప్రారంభించనున్న అద్భుత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. వైసీపీ నగర అధ్యక్షుడు ఆసపు వేణు మాట్లాడుతూ నగరంలో ఎక్కడా లేని విధంగా మహాత్మా గాంధీ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే అనేక ప్రాంతాలలో అల్లూరి సీతారామరాజు, వీరబ్రహ్మేంద్రస్వామి, శివాజీ మహారాజ్, అంబేద్కర్, కోడి రామ్మూర్తి వంటి అనేక మంది మహానుభావుల విగ్రహాలను నెలకొల్పి ఆయా జంక్షన్ లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నగర అభివృద్ధే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్,సీనియర్ కార్పొరేటర్లు కేదారిశెట్టి సీతారామమూర్తి, కంటుభుక్త తవిటి రాజు, వైసీపీ నాయకులు పిల్లా క్రాంతికుమార్, యడ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సూర్యారావు, డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దొడ్డి సూర్యారావు, సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ స్కూలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో పనస, నేరేడు, వేప, కాగు, నల్లమద్ది తదితర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సూర్యారావు, డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొట్టమొదటి కార్యక్రమంగా పర్యావరణం కాపాడే మొక్కలు నాటడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఆశపు మల్లేశ్వరరావు, కోశాధికారి శ్రీనాధు వెంకన్నబాబు, కమిటీ సభ్యులు జోగారావు మాస్టారు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మిపురం : బుధవారం వసంత పంచమి సందర్భంగా స్థానిక చింతలగూడ వీధి ఏ ఈ పాఠశాలలో పాఠశాలలో కొత్తగా చేరే ముగ్గురు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి యేటా ఫిబ్రవరి నెలలో వచ్చే వసంత పంచమి సందర్భంగా ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులకు నూతనంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఈ మేరకు ఈ ఏడాది బుధవారం వసంత పంచమి వచ్చిన సందర్భంగా మండలంలో ఉన్న పలు పాఠశాలల్లో చిన్నారులకు నూతనంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఆయా ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ మేరకు చింతలగూడ వీధి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల మేనేజర్ బేత కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో ముగ్గురు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కుమారస్వామి, వాలంటీర్లు సునీత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

సింగరాయిలో విజయవంతంగా 104 వైద్య శిబిరం

90 మంది రోగులకు వైద్య చికిత్సలు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని సింగరాయి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ధరణి సారధ్యంలో, గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు సహ కారంతో 104 వైద్య శిభిరం బుధవారం విజయ వంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 90 మంది రోగులు హాజరు కాగా సిబ్బంది సహకారంతో దీర్ఘ కాలిక వ్యాధులను స్క్రీనింగ్ చేసి చికిత్సలు జరిపి నెలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 104 సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది పాల్గొని సహకరించారు.

నారా లోకేశ్‌ని కలిసిన గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న శంఖారావం కార్యక్రమా నికి విచ్చేసిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ని జనసేన నేత గురాన అయ్యలు పార్వతీపురంలో మర్యా ద పూర్వకంగా కలిశారు. శాలు వాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

పైడితల్లి అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలోని పోలిపల్లి గ్రామంలో పైడితల్లి అమ్మవారి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ఘనం గా జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పిన్నింటి సూర్య నారాయణ, పిన్నింటి చిన్న తో పాటు వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి 2లక్షల 50వేలు రూపాయల విలువ చేసే వెండి కిరీటాన్ని అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన అజ్జరపు సుబ్బరాజు, బాకుర అప్పలనాయుడు అమ్మవారికి వెండి వడ్డాణాన్ని పెద్దలకు అందజేశారు.

శ్రీవిక్టరీ హైస్కూలులో శాస్త్రయుక్తంగా అక్షరస్వీకారమహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రం వేపాడలోని శ్రీవిక్టరీ హైస్కూలులో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించు కొని బుదవారం సామూహిక అక్షర స్వీకార మహోత్సవం శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. వేద పండితులు గోపజోష్యుల సాయి రామ్మర్మ వేద మంత్రోచ్ఛరణల నడుమ జరిగిన ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన సుమారు 25 మంది చిన్నారులు,వారి తల్లి దండ్రులు పాల్గొనగా ఉచిత రీతిన అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో స్కూలు కరస్పాండెంట్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ రాఘవ, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - పార్వతీపురం : స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవాలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు సమావేశమందిరంలో నిర్వహించిన దామోదరం సంజీవయ్య జయంతి ఉత్సవాలు కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి.కేశవనాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.డి. గయాజుద్దీన్, బిసి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి పి.రామారావు, సూరింటెండెంట్‌లు వి.సుజాత, బి.చిన్నికృష్ణ, ఎ.శ్రీనివాసరావు, ఎ.సూర్య నారాయణ, హాస్టలు వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గెడ్డలుప్పిలో సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని గెడ్డలుప్పిగ్రామ పంచాయతీలో 43లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయభవనాన్ని శాసనసభ్యులు అలజంగి జోగారావు బుదవారం నాడు ప్రారంభం చేసి ప్రజలకు అంకితం చేశారు. ఆయనకు గ్రామస్తులు, నేతలు అభిమానులు ఘణ స్వాగతం పలికారు. గాంధీజీకలలుగన్న గ్రామ స్వరాజ్య నిర్మాణం సచివాలయం వ్యవస్తతోనే సాధ్యమని నమ్మిన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సచివాలయం వ్యవస్తను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు జరిగాక గతనాలుగున్నర ఏళ్ల కాలంలోగెడ్డలుప్పి గ్రామంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నేరుగా ప్రజలకు లబ్ధి చేకూర్చడం జరిగిందని, అలాగేగ్రామంలో వందల మీటర్లు సీసీ కాలువలు, రోడ్లతో పాటు నాడు-నేడు ద్వారా పాఠశాలను అభివృద్ది చేయడం జరిగినదన్నారు. గ్రామానికి ముఖద్వారంగా నిలిచే సువర్ణముఖినదిపై వంతెన నిర్మాణం పూర్తిచేసి గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు చెప్పారు. గ్రామంలో ఇంటింటికికుళాయిలు ద్వారా త్రాగు నీరు సరఫరా చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. వంతెనకు ఇరువైపులా సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేయడమే కాకుండా కొత్తవలస గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే 2.45 కోట్ల రూపాయలు

గ్రాంట్ మంజూరు చేసినప్పటికీ గుత్తేదారు ఆలస్యం మూలంగా నిర్మాణం కాలేదని, త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మరలా వైఎస్సార్సీపీను గెలిపించి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిను రెండో సారి సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, వైస్ ఎంపీపీ టి సూర్యనారాయణ, సర్పంచులు అల్లు తిరుపతిరావు, రెడ్డి అనిత అప్పలనాయుడు, నారాయణరావు, ఎంపీటీసీ పాటూరి సత్యన్నారాయణ, పార్టీనాయకులు పోల ఈశ్వరణారాయన, అంబటి కృష్ణం నాయుడు, ఎన్ రామకృష్ణ, రత్నాకర్,వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో పాటు ఈఓ పి ఆర్డీ కుమార్ వర్మ,కార్యదర్శులు మోహనరావు, గౌతమి,సచివాలయం సిబ్బంది తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణ కోసం ఈ వారంలో 5051 దరఖాస్తులు : జేసీ

విశాలాంధ్ర - విజయనగరం : ఎన్నికల ప్రకటన వెలువడే వరకూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు అవకాశం ఉందని సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్ తెలిపోయారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో తన ఛాంబర్‌లో బుధవారం సమా వేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, మార్పులు, చేర్పులు, తొలగింపుల పట్ల ఆయా పార్టీల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. గత బుధవారం నుండి ఈ బుధవారం వరకు సవరణ కోసం జిల్లా వ్యాప్తంగా 5051 ధరఖాస్తులు వచ్చాయని, వాటిని త్వరగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే తమకు అందిన ఫిర్యాదులపైనా చర్యలు తీసుకొని, వాటి వివరాలను తెలియ జేస్తామని అన్నారు. ఈవిఎంలపై అవగాహన కలగడానికి, అపోహలు తొలగించడానికి అన్ని పార్టీల ప్రతినిధులకు ఈవిఎం బ్రోచర్లను అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ అనిత, గజపతినగరం నియోజకవర్గాల ఇఆర్ఓ ప్రమీల గాంధీ, ఎన్నికల సూపర్నెంట్ ప్రభాకర్, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, దయానంద్, రమేష్, డిటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వృద్ధులకు ఎంతో మేలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వృద్ధులను ఆదుకుంటున్న వైసం.రాష్ట్రం లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం లో బాగంగా గుమ్మలక్ష్మిపురం మండలం పరిధిలో వున్న సచివాలయాల పరిధిలో వున్న గ్రామాలలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరం లలో కేటరాక్ట్(అంతర కుసుమం) టెరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి విజయనగరంలో ఉన్న పుష్ప గిరి కంటి ఆసుపత్రికి 15 మంది రోగులను బుధవారం తరలించారు. ఈ మేరకు గురువారం రోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొళ్ళు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్సలకు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మా లాంటి అవ్వ తాత లకు కంటి చూపును తెప్పించే బాధ్యతగా తీసుకొని మాకు దగ్గర వుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న నగేష్ రెడ్డి కి రోగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కంటి వైద్య సహాయకులు శైలజ, ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.